

నర్సరీ పరిశోధన శాల అభివృద్ధికి వినతి

ప్రజాశక్తి-కడియం

మండలం వేమగిరిలో నర్సరీ రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఫ్లోరీ కల్చరల్ ప్రాంతీయ పరిశోధన సంస్థ అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్‌ను రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ కోరారు. ఈ మేరకు న్యూ ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో ఆయనను కలుసుకుని వినతి పత్రం అందజేశారు. నర్సరీ రైతుల విజ్ఞప్తిపై కేంద్రప్రభుత్వం ఆధీనంలో గల డైరెక్టర్ ఆఫ్ ఫ్లోరీకల్చరల్ రీసెర్చ్ (డిఎఫ్ఆర్) పూణే వేమగిరిలో ఫ్లోరీకల్చరల్ ప్రాంతీయ పరిశోధనా సంస్థను మంజూరు చేసిందని ఎంపీ భరత్ తెలిపారు. ప్రస్తుతం ఈ పరిశోధనా సంస్థలో అయిదుగురు శాస్త్రవేత్తలకుగాను ముగ్గురు మాత్రమే ఉండటంతో అనుకున్నంత మేర పరిశీలనా నివేదికలు త్వరితగతిన రాలేకపోతున్నాయని చెప్పారు.

కారు చౌకగా కార్పొరేట్లకు దేశ సంపద

సిఐటియు జిల్లా మహాసభల్లో నేతలు



సభలో మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశ సంపదను కారు చౌకగా కార్పొరేట్లకు దోచిపెడుతున్నాయని, ఈ విధానాలపై సమరశీల ఉద్యమాలకు ఉద్యోగులు, కార్మికులు సంసిద్ధం కావాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా మహాసభలు గురువారం ఉత్సాహంగా ప్రారంభం అయ్యాయి. మున్సిపల్ స్టేడియం నుంచి శ్యామలా థియేటర్ మీదుగా మెయిన్ రోడ్డుపై కోటిపల్లి బస్టాండ్ వరకూ మహాప్రదర్శన నిర్వహించారు. తొలుత 11 జెండాలతో మహిళలు, రాష్ట్ర నాయకులు, ఉద్యోగులు, కార్మికులు కవాతు నిర్వహించారు. ఎర్ర దుస్తులు ధరించి వందలాది మంది నిర్వహించిన ప్రదర్శనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ తీరును ఎండగడుతూ కార్యకర్తలు నినాదాలు చేశారు. అనంతరం కోటిపల్లి బస్టాండ్ వద్ద నిర్వహించిన సభకు సిఐటియు సీనియర్ నాయకులు ఎస్ఎస్ మూర్తి అధ్యక్షత వహించగా పౌరసంక్షేమ సంఘం కార్యదర్శి రాజులోవ సభికులను వేదికపైకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మహాసభల ప్రాధాన్యతను వివరించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా కార్మికులు, ఉద్యోగులు, కర్షకులతో పాటు ఇతర రంగాలల్లోనూ అసంతృప్తి నెలకొందన్నారు. ఈ నేపథ్యంలో సిఐటియు పిలుపుతో విశాల ఉద్యమాలకు కలిసివస్తున్నారని తెలిపారు. హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ మున్సిపల్ ఎన్నికలు, మోడీ గుజరాత్ గెలుపు వెనుక అదానీ, ఆ బజానీల వేల కోట్లు ఖర్చుచేశారని ఇదేమి ప్రజాస్వామ్యం అని ప్రశ్నించారు. ప్రపంచవ్యాప్తంగా సంక్షోభం అలుముకుంటోందన్నారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు ప్రజల్లో కొనుగోలు శక్తి పెంచడమే పరిష్కారమన్నారు. మోడీ ప్రభుత్వం ఇందుకు పూర్తి భిన్నంగా వ్యవహరిస్తోందన్నారు. దేశ సంపదను అంబానీ, అదానీలకు యధేచ్ఛగా దోచిపెడుతోందని వివరించారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సైతం కోడ్లుగా మార్చి కార్పొరేట్ అనుకూల విధానాలను అమలు చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మోడీ విధానాలను మరింత వేగంగా అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలో పోర్టులు, నౌకాశ్రయాలను ఒకొక్కటిగా అదానీ సంస్థలకు కట్టబెట్టేస్తోందన్నారు. తిరుపతిలో వెంకటేశ్వరుని సాక్షిగా చేసిన విభజన హామీలను ఇప్పటికీ అమలుకు నోచుకోలేదన్నారు. జగన్ ప్రభుత్వానికి 30 లోక్ సభ సభ్యులు ఉన్నా సాధించింది ఏమిటని ప్రశ్నించారు. పోలవరం నిర్వాసితులను గోదాట్లో ముంచేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మానవత్వం ఉందా అని ప్రశ్నించారు. సిఐటియు జాతీయ ఉపాధ్యక్షులు బేబిరాణి మాట్లాడుతూ చెత్తపన్ను, విద్యుత్ ఛార్జీల పెంపు, మంచినీటి కనెక్షన్లకు మీటర్ల ఏర్పాటు, అధిక ధరలు మోడీ ప్రభుత్వ విధానాల ఫలితమేనని వివరించారు. 2014కు ముందు అధిక ధరలు అదుపు చేస్తాం, నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామంటూ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా బుట్టదాఖలు చేశారన్నారు. కుల, మత, ప్రాంత విద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేసే ప్రయత్నాలను ఐక్య ఉద్యమాలతో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్మిక ఉద్యమాలపై జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అక్రమ అరెస్టులతో ఉక్కుపాదం మోపుతోందని పోలీసులతో ఎంతకాలం ప్రభుత్వాన్ని నడుపుతారని ప్రశ్నించారు. ఎల్ఐసి యూనియన్ సౌత్ జోన్ అధ్యక్షులు సతీష్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం దేశభక్తి పేరుతో కార్పొరేట్ల భక్తి ప్రదర్శిస్తోందన్నారు. ఆకలి సూచీలో భారతదేశం 101వ స్థానంలో ఉందని వివరించారు. వ్యవస్థలన్నీ కూలిపోతున్న ఈ దశలో కార్మికులు, ఉద్యోగులు, కర్షకులు ఏకమై ఉద్యమాలను మరింత తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.అరుణ్ మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలు పైసా పెట్టుబడి లేకుండా ప్రజల సంపదను దోచుకుంటున్నాయని వివరించారు. నగర కార్పొరేషన్ ఖాళీ స్థలాల పన్ను వసూల కోసం స్థలాలు జప్తు చేస్తామంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడాన్ని తప్పుపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కోశాధికారి ఎ.వి.నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పోశమ్మ, బేబిరాణి, ఎపిఎంఎస్ఆర్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణ, సిఐటియు జిల్లా కార్యదర్శి సుందర్ బాబు, నగర కార్యదర్శి కెఎస్‌వి.రామచంద్రరావు, ఉపాధ్యక్షులు పూర్ణిమరాజు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జువ్వల రాంబాబు, ఐద్వా కార్యదర్శి టి.తులసి, సీనియర్ నాయకులు టిఎస్.ప్రకాష్, పోలిన వెంకటేశ్వరరావు, పౌర సంక్షేమ సంఘం నగర కార్యదర్శి బి.పవన్ వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న మహిళలు

విలువలకు కట్టుబడిన తెన్నేటి విశ్వనాథం



సభలో మాట్లాడుతున్న వెంకయ్యనాయుడు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్ర రాష్ట్ర తొలి రెవెన్యూ మంత్రి తెన్నేటి విశ్వనాథం రాజకీయ విలువలకు కట్టుబడిన వ్యక్తి అని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు అన్నారు. గురువారం స్థానిక ఆంధ్ర కేసరి సెంటినరీ జూనియర్ కళాశాల ఆవరణలో కళాశాల అర్ధ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న వెంకయ్యనాయుడు తెన్నేటి విశ్వనాథం విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైతిక విలువలు, సిద్ధాంతాలకు కట్టుబడి రాజకీయాలకు అతీతంగా ప్రజా సేవే పరమావధిగా భావించి రాజకీయాలు నెరపిన కొద్ది మంది నాయకుల్లో తెన్నేటి విశ్వనాథం అగ్రగణ్యులని పేర్కొన్నారు. గాంధీజీ పిలుపుతో 1922లో న్యాయవాద వృత్తిని వదలి స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నారన్నారు. సబర్మతి ఆశ్రమంలో ఉండి గాంధీజీ సిద్ధాంతాలు ఔపోసన పట్టి, ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో పార్లమెంటరీ కార్యదర్శిగా, ఆంధ్ర రాష్ట్ర ప్రథమ రెవెన్యూశాఖ మంత్రిగా పని చేశారన్నారు. విశాఖ మున్సిపల్ చైర్మన్‌గా, ఎంఎల్ఎగా, ఎంపీగా సేవలందించిన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కోసం పదవీత్యాగం చేసిన ధీరుడని, పదవులకే ఆయన వన్నె తెచ్చారని చెప్పారు. ఆయనతో తనకు ఉన్న సాన్నిహిత్యాన్ని వెంకయ్యనాయుడు గుర్తు చేసుకున్నారు. అనంతరం వెంకయ్య నాయుడును కళాశాల నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జక్కి ప్రసాద్ రావు, జమ్మి రామారావు, ఎంఎల్‌సి ఆదిరెడ్డి భవాని, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, పారిశ్రామికవేత్త బొప్ప వీరాస్వామినాయుడు, రౌతు సూర్యప్రకాశరావు, కంటిపూడి సర్వారాయుడు, లక్ష్మీనారాయణ జవ్వార్, భరత నాగిరెడ్డి పాల్గొన్నారు.



సంతకాలు సేకరిస్తున్న ఉపాధ్యాయులు

సిపిఎస్‌పై ఉద్యోగుల సంతకాల సేకరణ

ప్రజాశక్తి-కడియం

ప్రభుత్వం వెంటనే సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యోగ ఉపాధ్యాయులు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. కడియం మండల విద్యా వనరుల కేంద్రం వద్ద యుటిఎఫ్ సిపిఎస్ జిల్లా కమిటీ అధ్యక్షులు కె.రమేష్, జిల్లా కోశాధికారి ఇవిఎస్ఆర్ ప్రసాద్ సంతకాలు చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశంలో చాలా రాష్ట్రాలు సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ వైపు అడుగులు వేస్తున్నాయని ఈ సందర్భంగా వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగులు సంతకాలు చేసి ఉద్యమానికి తన మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు బివి.ఆనంద్ కుమార్, ఆకుల వీర్రాజు, ఎస్.అనిత, చిలుకూరి శ్రీనివాసరావు, ఎన్.రత్నకుమారి, వనజ, అబ్బాయి, శాస్త్రి, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

కోర్టు ఉద్యోగ పరీక్షలకు 4,409 మంది హాజరు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

కోర్టుల్లోని ఉద్యోగ నియామకాలకు జిల్లాలో 5,298 మందికిగాను 4409 మంది హాజరయ్యారని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.వెంకట జ్యోతిర్మయి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టిక్కెట్లు పొందడంలో ఇబ్బందులు ఎదురైతే హెల్ప్ డెస్క్ ఫోన్ నంబరు 0863-2372752 లేదా helpdesk-hc.ap@alij.gov.inలో సంప్రదించాలన్నారు. జిల్లా పరిధిలో ఐదు కేంద్రాలలో నిర్వహించిన ఈ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న వికలాంగుల కేటగిరీలో 72 మందికి గాను 62 మంది హజరైనట్టు తెలిపారు. శుక్రవారం ఉదయం ఒక షిఫ్ట్‌లో ఉదయం 9.00 గంటల నుంచి ఉదయం 10.30 గంటల వరకు మాత్రమే జిల్లా పరిధిలోని నాలుగు కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. న్యాయ శాఖలో ఉద్యోగ నియామకాలకు నిర్వహించే రాత పరీక్షకు హాల్ టిక్కెట్లు పొందిన అభ్యర్థులు వారి పరీక్షా సమయానికి గంటా 30 నిమిషాల ముందు వారికి కేటాయించిన పరీక్షా కేంద్రమునకు చేరుకోవాలన్నారు. పరీక్షా సమయమునకు 15 నిమిషములు ముందు, పరీక్షా కేంద్రాల ద్వారాలు మూసివేస్తారని, ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని స్పష్టం చేశారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు, తప్పనిసరిగా ఏదైనా ఒక గుర్తింపు కార్డు తీసుకుని రావాలని తెలిపారు.

భూ హక్కుపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-తాళ్లపూడి, చాగల్లు

రైతుల సౌలభ్యం కోసం జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకాన్ని రైతులంతా ఉపయోగించుకోవాలని గజ్జరం గ్రామ సర్పంచ్ డాక్టర్ గండి రాంబాబు అన్నారు. ఈ పథకంపై రైతులకు గురువారం గ్రామ సచివాలయం వద్ద అవగాహన సమావేశం నిర్వహించారు. సర్పంచ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దారు అహ్మద్ మాట్లాడుతూ రైతులు ఎవరైనా తమ డాక్యుమెంట్స్‌లో, భూమి మీద మార్పులు చేర్పులు ఉంటే సరి చేసుకోవచ్చని ఈ పథకం యొక్క ఆవశ్యకతను రైతులకు వివరించారు. ఈ అవగాహన సమావేశంలో వీరితోపాటు మండల సర్వేయర్, విఆర్ఓ శంకరం, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు రైతులు పాల్గొన్నారు. చాగల్లు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం భూముల రీసర్వే లో భాగంగా తహశీల్దారు ఎం.శ్రీనివాసరావు ఈఅవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం భూమి హక్కులు, హద్దుల సమస్యలు లేకుండా ఉండడం కోసం జగనన్న భూ రక్ష పథకం ఏర్పాటు చేశారని, ఇందులో భాగంగా సర్వేయర్లు రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పొలాలను సందర్శించి హద్దులను హక్కులను నిర్ణయిస్తున్నారని చెప్పారు.

30న పిసిసి అధ్యక్షుడు రుద్రరాజు పర్యటన

ప్రజాశక్తి-పెరవలి

పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఎన్నికైన తర్వాత తొలిసారి జిల్లా పర్యటనకు వస్తున్నట్టు మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ కొవ్వూరు నియోజకవర్గం ఇన్‌ఛార్జి అరిగెల అరుణకుమారి తెలిపారు. జిల్లా పర్యటనకు ఈ నెల 30వన ఆయన వస్తున్న సందర్భంగా రాజానగరం నియోజకవర్గంలో నియోజవర్గాల ఇన్‌ఛార్జీల సమీక్ష సమావేశం ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

పాడి పశువులకు వైద్య శిబిరం

ప్రజాశక్తి-చాగల్లు

చాగ్లలు గ్రామంలో పశువైద్యశాల ఇంటాస్ ఫార్మా కంపెనీ సాయం సహాయంతో పాడి పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స, వివిధ వ్యాధుల నివారణ కోసం పాడి రైతులకు పశు విజ్ఞాన బడిని నిర్వహించినట్లు డాక్టర్ యు.ముకేశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 35 పశువులకు, గర్భకోశ వ్యాధులకు చికిత్సలు, చూడు పరీక్షలు చేసినట్టు తెలిపారు. పశు విజ్ఞాన బడిలో భాగంగా ఏడాదికి ఒక దూడ విశిష్టతను రైతులకు అవగాహన కల్పించారు. ఈ పశువైద్యశిబిరంలో సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి, పశు వైద్యాధికారి డాక్టర్ యు.ముఖేష్, ఇంటాస్ అర్జునరావు, రత్నాకర్, వెంకట్, విజయలక్ష్మి, మధులిక ల్గొన్నారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-కడియం

కడియం గ్రామంలోని శెట్టిబలిజపేటలో నూతన అంగన్‌వాడీ భవన నిర్మాణానికి సర్పంచ్ మోసిగంటి సత్యవతి గురువారం భూమిపూజ చేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యవతి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగమణి మాట్లాడుతూ ఇప్పటివరకు అంగన్‌వాడీ భవనం అద్దె ఇంట్లో కొనసాగిందని, ప్రస్తుతం స్థలసేకరణతో పాటు, రూ.13 లక్షల 50 వేల నిధులతో నూతన అంగన్వాడీ భవనం అన్ని సదుపాయాలతో నిర్మాణం చేపట్టినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలోఉపసర్పంచ్ వెలుగుబంటి నాని, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సత్యశ్రీ పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి-పెరవలి

కానూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గురువారం 8వ తరగతి విద్యార్థులకు ఎంఎల్ఎ జి.శ్రీనివాస్ నాయుడు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి పేద విద్యార్థులను గ్లోబల్ సిటిజెన్లుగా తీర్చిదిద్దేలా, డిజిటల్ విధానంలో పాఠ్యాంశాలను సులభంగా అర్థమయ్యేలా ప్రణాళిక రూపొందించారని చెప్పారు. వారికి మెరుగైన చదువులు దిశగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతిలోకి అడుగుపెట్టిన ప్రతి విద్యార్థికి ఇకపై ఏటా బైజూస్ కంటెంట్‌తో కూడిన ఉచిత ట్యాబ్‌లు పంపిణి చేస్తూ ఆఫ్ లైన్లో కూడా పనిచేసే విధంగా తగు చర్యలు తీసుకుంటున్నారన్నారు. 8వ తరగతి చదువుతున్న 2025 విద్యా సంవత్సరంలో సిబిఎస్ విధానంలో ఇంగ్లిష్ మీడియం 10వ తరగతి పరీక్ష రాసేలా పిల్లలను తీర్చిదిద్దటమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం పని చేస్తోందన్నారు. నియజ వర్గంలో మొత్తం 2,245 ట్యాబ్స్ మంజూరయ్యాన్నారు. కానూరులో 190 ట్యాబ్‌లు విద్యార్థులకు అందించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి కొమ్మిశెట్టి రామాంజని ఎంపిపి కె.సీతారామ్ ప్రసాద్ సర్పంచ్ భావన మధు పూర్ణచందు, వైసిపి మండల అధ్యక్షులు వీరమల్లు సత్యనారాయణ, మాజీ సర్పంచ్ అంబటి లక్ష్మీ బ్రహ్మయ్య, అనపర్తి నర్సమ్మూర్తి, ఎంపిటిసిలు కోలా లక్ష్మీపార్వతి, మత్తల ఉషారాణి, కరుటూరి గోపి, తోట సురేష్, ఎంపిడిఒ సింగంశెట్టి రమేష్, ఎంఇఒ వెలగల హైమావతి పాల్గొన్నారు.

శ్మశాన వాటిక అభివృద్ధికి శంఖుస్థాపన

ప్రజాశక్తి-గోకవరం

వీరలంకపల్లిలో శ్మశాన వాటిక అభివృద్ధికి ఎంపిపి సుంకర శ్రీవల్లి వీరబాబు శంఖుస్థాపన చేశారు. పంచాయతీ నిధులతో నూతన బోరుకు కొబ్బరికాయ కొట్టి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి సుంకర శ్రీవల్లి వీరబాబు మాట్లాడుతూ ఇప్పటికీ పలు గ్రామాల్లో ఎంపిపి నిధులతో స్మశాన వాటికలను అభివృద్ధి చేసినట్టు చెప్పారు. శ్మశాన వాటికలకే మొదటి స్థానం ఇస్తున్నట్టు చెప్పారు. మండలంలో వివిధ గ్రామాల్లో ఎంపిపి నిధులతో అభివృద్ధి పనులను చేపట్టామని, ప్రజల అవసరాలను తీరుస్తూ అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. పులపర్తి బుజ్జి, ఉనుకూరి అసిరమ్మ యేసురత్నం, ఉప సర్పంచ్ అల్లాడి రాంబాబు పాల్గొన్నారు.

వేమగిరిలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

కడియం : మండలంలోని వేమగిరిలో 'ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఇంటింటికీ వెళ్లి సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. పార్టీ ఇచ్చిన అభిప్రాయ సేకరణ పత్రంలో వివరాలు సేకరించి, పార్టీ నిర్దేశించిన ఫోన్ నెంబర్ 9261292612కు మిస్డ్ కాల్ ఇవ్వమని, రాబోయే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి, పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

క్షయ నివారణపై దృష్టి

చాగల్లు : క్షయ వ్యాధి (టిబి) నివారణపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక దృష్టి చేపట్టిందని సీనియర్ ట్రీట్మెంట్ సూపర్‌వైజర్ బి.భాగ్యలక్ష్మి అన్నారు. నేలటూరులో క్షయ వ్యాధిని గుర్తించేందుకు ప్రత్యేక సర్వే నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా ఈ సర్వే జరుగుతోందని, ఈ కార్యక్రమంలో జె.మనోజ్‌కుమార్, పూర్ణిమ కస్తూరి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

ఆర్‌బికెల ద్వారా పాల సేకరణ

తాళ్లపూడి : ఇకనుండి నాణ్యమైన పాల సేకరణతో పాటు అమ్మకాలు కూడా ఆర్‌బికె ద్వారా నిర్వహిస్తామని వేగేశ్వరపురం గ్రామ సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు అన్నారు. జగనన్న పాలవెల్లువ కార్యక్రమంలో గ్రామంలోని ఆర్‌బికె వద్ద పాల సేకరణను సర్పంచ్ గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ పథకంలో భాగంగా పాడి వ్యవసాయం మహిళా గ్రూపుల ఏర్పాటు చేయనున్నట్టు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు గ్రామ కార్యదర్శి డిఎస్‌సి శ్రీనివాస్, వైసిపి నాయకులు బ్రహ్మానందం పాల్గొన్నారు.

పాత్రికేయుని కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - ధవళేశ్వరం

పితృవియోగంతో బాధ పడుతున్న పాత్రికేయుడు, డ్రీమ్స్ విద్యా సంస్థల అధినేత అంగర రమేష్ కుటుంబాన్ని గురువారం రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్ రామ్ తండ్రి రాష్ట్ర బిసి జెసి చైర్మన్ మార్గాని నాగేశ్వరరావు పరామర్శించారు. తొలుత అంగర రమేష్ తండ్రి అంగర వెంకటేశ్వరరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన వెంట వైసిపి నాయకులు గోలి దేవకుమార్, డాక్టర్ చొల్లంగి సత్యగిరి, పందెళ్ళ భాను ప్రసాద్ పాల్గొన్నారు.

యూత్ క్లబ్‌లు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-రాజానగరం

యువజన సర్వీసుల శాఖ, సెట్రాల్ ఆధ్వర్యాన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు మండల యువతతో గ్రామ స్థాయిలో యూత్ క్లబ్బుల ఏర్పాటుపై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. దీనిలో ప్రజా పరిషత్ కార్యాలయం పరిపాలనాధికారి ఎం.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రతి సచివాలయ పరిధిలో 15 నుంచి 20 ఏళ్ల మధ్య వయస్సులో యువతతో యూత్ క్లబ్స్ ఏర్పాటు చేసి ప్రతి క్లబ్‌లో 10 నుండి 15 మంది సభ్యులు ఉండాలన్నారు. క్లబ్ సభ్యులు సోషల్ యాక్టివిటీ కార్యక్రమాల్లో పాల్గొనాలని, సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించాలని తెలిపారు. దీనిలో సెట్రేట్ మేనేజర్ కె.ఎస్.వి.కాశీ విశ్వేశ్వర రావు, యువజన సర్వీసుల శాఖ సూపరింటెండెంట్ సివి.సూర్యనారాయణ, ఫీల్డ్ ఆఫీసర్ కె.గౌతమ్, పంచాయతీ కార్యదర్శులు, యువతీ యువకులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'




కానీ తమరి జాతకం మా దగ్గరుంది..!!

పలు పాఠశాలల్లో ఘనంగా గణిత దినోత్సవం

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గురువారం పలు పాఠశాలల్లో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

బిక్కవోలు కొంకుదురు ఉన్నత పాఠశాల హెచ్ఎం కొవ్వూరి అమ్మిరెడ్డి రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గణిత ఉపాధ్యాయులు కొప్పిశెట్టి శ్రీకష్ణసాయి, పడాల ఈశ్వరరెడ్డి, మహ్మద్ వలీషాల ఆధ్వర్యంలో విద్యార్థులు తాము స్వయంగా తయారు చేసిన వివిధ గణిత మోడళ్లను పాఠశాల ఆవరణలో ప్రదర్శించారు. అనంతరం 6,7,8 తరగతుల విద్యార్థులను జూనియర్స్ గాను, 9,10 తరగతుల విద్యార్థులను సీనియర్స్ గాను విభజించి వారికి గణిత క్విజ్‌ను నిర్వహించారు. వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేసారు. **సీతానగరం** జ్ఞాననిధి పాఠశాలలో ప్రిన్స్‌పల్ మంగరాజు ఆధ్వర్యంలో వివిధ పరికరాలతో వస్తువులు తయారు చేసే ప్రదర్శించారు. విద్యార్థులు గణిత దినోత్సవాన్ని ఆంగ్ల అక్షరమాలలో రూపంలో కూర్చుని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, వసంత్, అలేఖ్య, అగ్ని ప్రసాద్, సుందరి, పాఠశాల కరస్పాండెంట్ దాసరి లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు. **తాళ్లపూడిలో** రాగోలపల్లి ఎంపిపి పాఠశాల హెచ్ఎం దున్నా దుర్గారావు పాఠశాల ఆవరణలో రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సహోపాధ్యాయుడు ఈతకోట సత్యనారాయణ, సిబ్బంది కుమారి, వరలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు. మండల మానవత శాఖ ఆధ్వర్యంలో కరిబండి విద్యాసంస్థల ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఎస్ఐ, కానిస్టేబుల్ పోటీ పరీక్షల కోసం నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల వద్ద రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. **ఉండ్రాజవరం** మల్లిన వెంకట నరసమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం విశ్వ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన గణిత దినోత్సవంలో ఎంఎల్ఎ జి.శ్రీనివాస్ నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, జెడ్‌పిటిసి నందిగం భాస్కర రామయ్య, ఎంపిపి పాలాటి ఎల్లారీశ్వరి, గ్రామ సర్పంచ్ మెండే వెంకటరావు, విద్యా కమిటీ చైర్మన్ కరెళ్ల సోంబాబు పాల్గొన్నారు. **దేవరపల్లి** భాష్యం స్కూల్లో విద్యార్థులు వివిధ రంగులతో తీర్చిదిద్దిన రామానుజన్ చిత్రపటం, గణిత నమూనాలు, పజిల్స్, మాథ్స్ ట్రీ ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపల్ పి.పేరయ్య నాయుడు వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చాంప్స్ ప్రిన్సిపల్ షేక్ షబానా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సీతానగరంలో..

సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

నిడదవోలు : సుబ్బరాజుపేట 17వ వార్డు ఎస్‌సి ఏరియాలో గురువారం మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి కొబ్బరికాయ కొట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఇటీవల ప్రజాశక్తిలో వచ్చిన కథనానికి ఆయన స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కెవి.పద్మావతి, వైస్ చైర్మన్ యలగాడ బాలరాజు, గంగుల వెంకటలక్ష్మి, కౌన్సిలర్లు పిట్టా పద్మావతి, పువ్వల రతీదేవి, కొత్తపల్లి సుప్రియ, కామిశెట్టి వెంకట సత్తిబాబు, ఎ.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు రుణాలకు సిసిఆర్‌సి తప్పనిసరి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

జిల్లాలో సాగు చేసే రైతులందరూ పంట సాగుదారు హక్కుపత్రం తప్పనిసరిగా కలిగి ఉండాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లో సిసిఆర్‌సి పోస్టర్‌ను జెసి ఎన్.తేజ్ భరత్‌తో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు చెందిన కౌలు రైతులకు వైఎస్ఆర్ భరోసా-పిఎం కిసాన్ కింద ఏటా రూ.13,500 పెట్టుబడి సాయం అందిస్తున్నట్టు చెప్పారు. భూమి లేని కౌలు రైతులు, దేవాదాయ భూములను సాగు చేస్తున్న చిన్న, సన్నకారు రైతులు సిసిఆర్‌సి కార్డులు పొందేందుకు యోగ్యత కలిగి ఉంటారన్నారు. ఆర్‌బికెలో, సచివాలయంలో, విఆర్‌ఒను సంప్రదించి పంట సాగుదారు హక్కుపత్రం పొంద వచ్చన్నారు. భూ యజమాని లేదా వారి ప్రతినిధి, సాగుదారు, విఆర్‌ఒల సంతకాలతో సిసిఆర్సి పత్రం జారీ చేస్తామని మాధవీలత తెలిపారు. దరఖాస్తు చేసుకున్న మూడు రోజుల్లో 11 నెలల కాల పరిమితితో సిసిఆర్‌సి కార్డు చేస్తామన్నారు. ఈ పత్రం రైతు భరోసా కింద ఏటా పంట బీమా, సున్నా వడ్డీ పథకం, నష్ట పరిహారం కోసం ఉపయోగమన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎన్‌జిఒ కార్యవర్గం

ప్రజాశక్తి - కాకినాడ



కలెక్టర్ కృతికా శుక్లాను కలిసిన నూతన కార్యవర్గం

నూతనంగా ఎన్నికైన ఏపిఎన్జీఒ అసోసియేషన్ సభ్యులు మర్యాద పూర్వ కంగా గురువారం కలెక్టర్ కృతికా శుక్లాను కలిసి పరిచయం చేసుకున్నారు. కార్యక్ర మంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసు, జిల్లా అధ్యక్షులు గుద్దటి రామ మోహన్ రావు, కార్యదర్శి పేపకాయల వెంకట కష్ణ, కోశాధికారి యండమూరి పద్మ మీనాక్షి, సహ అధ్యక్షులు మట్టపర్తి వెంకటేశ్వర రావు, ఉపాధ్యక్షులు పాలపర్తి మూర్తి బాబు, సరెళ్ల చంద్ర రావు, కేవిఎన్వి ప్రసాద్, కార్య నిర్వాహక కార్యదర్శి డి.డేవిడ్ ఏలియాజర్, కాకినాడ సిటీ అధ్యక్షులు ఎస్‌కె అజీజ్ సిటీ కార్యదర్శి ఎ.సత్తి రాజు, ఉపాధ్యక్షులు సిహెచ్.శివరామ కుమార్ పాల్గొన్నారు.

26 నుంచి జెఎన్‌టియుకెలో స్పాట్ అడ్మిషన్లు

ప్రజాశక్తి - కాకినాడ

జెఎన్‌టియుకె ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఐఎస్), స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ (ఎస్ఎంఎస్), యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె), యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నరసారావుపేట (యుసిఇఎన్)లలో కన్వీనర్ కోటాలో భర్తీ కాకుండా మిగిలి ఉన్న ఎంటెక్, ఎం.ఫార్మశీ, ఎంబిఏ, ఎంసిఏ సీట్లకు ఈనెల 26, 27వ తేదీలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు డైరెక్టర్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ కె.పద్మరాజు తెలిపారు. ఈ నెల 26వ తేదీన సోమవారం ఉదయం డైరెక్టర్ అడ్మిషన్స్ విభాగం ఆధ్వర్యంలో ఎంబిఏ, ఎంసిఏ కోర్సులకు కేటగిరీ వారీగా స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తామని, 27వ తేదీ మంగళవారం ఉదయం ఎంటెక్, ఎం.ఫార్మశీ కోర్సులకు కేటగిరీ వారీగా స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తామన్నారు. ఎంటెక్, ఎం.ఫార్మశీ కోర్సులలో చేరేందుకుగాను గేట్, ఏపి పిజిఈసెట్, జీప్యాట్లలో అర్హత సాధించిన వారు అర్హులని, ఎంబిఏ, ఎంసిఏ కోర్సులలో చేరేందుకు గాను ఐసెట్ అర్హత సాధించిన వారు అర్హులని తెలిపారు. స్పాట్ అడ్మిషన్స్ ద్వారా ఈ కోర్సులలో చేరగోరే విద్యార్థులు రిజిస్ట్రార్ జెఎన్‌టియుకె అడ్మిషన్స్ పేరున ఆన్‌లైన్‌లో రూ.1000లు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలని, కోర్సులలో చేరిన వారికి ఫీజు రీయింబర్స్మెంట్ ఉండదని తెలిపారు. పూర్తి వివరాలను జెఎన్‌టియుకె వెబ్‌సైట్ www.jntuk.edu.in ద్వారా తెలుసు కోవచ్చునని పద్మరాజు తెలిపారు.

బిసి కాపుల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

గత ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఈడబ్ల్యు 10 శాతం వాటాలో కాపులకు 5 శాతం విద్యా, ఉద్యోగాలలో అవకాశాలు కల్పిస్తూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన చట్టం చెల్లుతుందని కేంద్రం ప్రకటనతో స్పష్టం ఐయిందని మాజీ మేయర్, కాకినాడ జిల్లా తెలుగుమహిళా అధ్యక్షురాలు సుంకర పావని తిరుమల కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈడబ్ల్యు 10శాతం వాటాలో 5శాతం కాపులకు చంద్రబాబు ప్రకటించటం చెల్లదని దానినీ రద్దు చేస్తూ 2019 జులై లో రాష్ట్రా అసంబ్లీ లో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేసిన ప్రకటన ఎంత బూటకమొ ప్రజలు అర్థమయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో చంద్రబాబు కల్పించిన 5శాతం రిజర్వేషన్ వెంటనే అమలు జరపాలని సుంకర పావని డిమాండ్ చేశారు. గత మూడేళ్లగా నష్టపోయిన కాపులకు న్యాయం చెయ్యాలని, అదేవిధంగా ప్రస్తుతం మొదలైన ఉద్యగ నోటిఫికేషన్‌లలో ప్రయోజనం పొంద డానికి వీలుగా దరఖాస్తు గడువు పెంచాలని సుంకర పావని డిమాండ్ చేశారు.

లింగ వివక్షపై అవగాహన

ప్రజాశక్తి - తాళ్లరేవు

లింగ వివక్షతకు వ్యతిరేకంగా గత నెల రోజులుగా మహిళా సంఘాలకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఏపీఎం సన్యాసిరావు తెలిపారు. తాళ్ళరేవు మండలం మహిళా సమాఖ్య కార్యాలయంలో లింగ వివక్షతపై ఎంపిపి రాయుడు సునీత అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో ఎంపిపి మాట్లాడారు. ప్రస్తుతం ఆడవారిపై రక్షణ నిమిత్తం దిశా చట్టాన్ని తీసుకొచ్చిం దన్నారు. న్యాయవాది ఎడ్ల కుటుంబరావు మాట్లాడుతూ స్త్రీ పురుషులు ఇద్దరూ సమానులేనని వారిద్దరికీ చదువులోనూ ఉద్యోగాల్లోనూ రాజకీయ, సామాజిక రంగాల్లోనూ సమానఅవకాశాలు ఉండాలన్నారు. అనంతరం ఎంపీపీ రాయుడు సునీత సభ్యులందరితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏ.పీ.ఎం. ఆర్.సన్యాసిరావు, రాయుడు గంగాధర్ , మండల సమాఖ్య అధ్యక్షురాలు దున్న ఝాన్సీ, సభ్యులు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

మత్స్య సంపద అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

రాష్ట్రంలో మత్య సంపద మరింత అభివద్ధికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కషి చేస్తోందని ఏలేశ్వరం చైర్పర్సన్ అలమండ సత్యవతి అన్నారు. ఏలేరు రిజర్వాయర్లో 8.01 లక్షల మేలు జాతి చేప పిల్లలను గురువారం ఆమె విడుదల చేశారు. జిల్లా మత్స్య శాఖ అధికారి లాల్ మహమ్మద్ మాట్లాడుతూ మీరు జాతికి చెందిన బొచ్చే రాగండి ఎర్రమైలా చేప పిల్లల సేకరించి వివిధ చెరువుల్లో మూడు సెంటీమీటర్లు వరకు పెంచి రిజర్వాయర్లో విడిచినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఏలేరు కమిటీ చైర్పర్సన్ టీ.శైలజ పార్వతి, కమిషనర్ కె.శ్రీనివాసరావు, మత్స్య శాఖ అభివృద్ధి అధికారులు కె.శ్రీరామకృష్ణ, ఉమామహేశ్వరరావు, గోపాలకృష్ణ, సిబ్బంది ఉన్నారు.

ఉపాధి పనుల్లో అవకతవకలు సహించం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు జరిగిన, నాణ్యత లోపించిన సహించేది లేదని డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి అన్నారు. మండలంలోని ఎర్రవరం గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో భాగంగా చేపట్టిన పంట కాలువల ఆధుని కీకరణ పనులను ఆమె గురువారం పరిశీలించారు. ఉపాధి హామీ కూలీలకు సకాలంలో వేతనం అందేల మస్తర్లు రూపొందించాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పని కల్పించేందుకు చర్యలు తీసుకుంటా మని పీడీ వెంకటలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో ఎపిఒ మధుసూదన్, అశోక్ తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మత్తులు కారణంగా ఈ నెల 23వ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు కొన్ని ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎఇ జి.ప్రసాద్ తెలిపారు. ఎన్టీఆర్ కాలనీ, నవోదయ స్కూల్, గణేష్ కాలనీ, సత్తిరెడ్డి పేట, దర్గాపేట, పాత పెద్దాపురం, పాసిలవారి వీధి, కాకర్ల వారి వీధి, గోలి వారి వీధి, మెయిన్ రోడ్డు, మరిడమ్మ గుడివీధి, తాడితోట, కుమ్మరవీధి, పద్మనాభకాలనీ, మిరపకాయలు వీధి, భాస్కర్ కాలనీ, బంగారమ్మ గుడి వీధి, వీరయ్యమ్మపేట, నువ్వులు గుంట వీధి,పాత ఆసుపత్రి వీధి, మంగళవారపు పేట, గౌరీ కోనేరు కాలనీ, అంకయ్యపేట, సుబ్బయ్యపేట ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు తెలిపారు. అంతరాయానికి వినియోగదారులు సహకరిం చాలని ఎఇ ప్రసాద్ కోరారు. **సామర్లకోట** స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 8.00 నుండి మధ్యాహ్నం 2.00 వరకు గోలివారివీదీ, సాంపంగి తోట నిమ్మ తోట, పల్లాందొడ్డి, మఠం సెంటర్, సత్యనారాయణ పురం, ప్రెసిడెంట్ గారి వీధి, గంటా వారివీధి తాంద్రాపాపరాయుడుబొమ్మ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నటు ఎఇ. జి.ప్రసాద్ తెలిపారు. విద్యుత్ అంతరానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

మధ్యాహ్న భోజనం వర్కర్‌కు గాయాలు

ప్రజాశక్తి-కరప

కరప మండలం ఉప్పలంకలో మధ్యాహ్నం భోజనం పథకం కార్మికురాలకు అగ్ని ప్రమాదంలో గాయాలు అయినట్లు ఎంఈఒ కేబి కష్ణవేణి తెలిపారు. గురువారం ఉప్పలంక ప్రాథమికోన్నత పాఠశాలలో ఉదయం 9:30 సమయంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు వంటలు చేసే సమయంలో గ్యాస్ స్టవ్‌పై వంటలు చేస్తుండగా మంట సరిగ్గా రాకపోవడంతో ఎండిఎం వర్కర్ చెక్క సత్యవతి గ్యాస్ సిలిండర్‌ను ప్రక్కకు వంచి వెలిగించగా వేగంగా గ్యాస్ ఒక్కసారిగా రావడంతో మంటలు రేగడంతో ఆమెకు చేతులపై స్వల్ప గాయాలయ్యాయి. ఉపాధ్యా యులు జే ఉషశ్రీ, ఎస్ శ్రీనివాస్ మంటలను ఆర్పివేశారన్నారు. ప్రమాదంలో గాయపడిన వర్కర్‌ను చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ ఆమె చికిత్స పొందుతోంది. ఎంఇఒ కృష్ణవేణి ఆసుపత్రికి వెళ్లి సత్యవతి నుంచి ప్రమాద వివరాలు సేకరించి ఉన్నత అధికారులకు సమర్పించినట్లు తెలిపారు.

వాకతిప్పలో గడప గడపకూ..

ప్రజాశక్తి - యు. కొత్తపల్లి

మండలంలోని వాకతిప్ప గ్రామ సచివాలయం పరిధిలో గురువారం ఎంఎల్ఎ పెండెం దొర బాబు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో గడపగడపకు తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని అర్హత ఉండీ కూడా ఇప్పటికీ సంక్షేమ పథకాలు అందని వారి వివరాలను సేకరించి వెంటనే సంక్షేమ పథకాలు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని గ్రామ సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. ఆయన వెంట కార్యక్రమంలో ఎంపీపీ, కారే సుధ శ్రీనివాసరావు, రావు చిన్నారావు, సర్పంచ్ పాలాని దొరబాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వినియోగదారులకు అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక టిటిడి కళ్యాణ మండపం ఎదురుగా ఉన్న రైతు బజారులో వినియోగదారుల హక్కు లపై అవగాహన సదస్సు నిర్వహించారు.వినియోగదారుల సంఘం అధ్యక్షులు భళ్లమూడి సూర్యనారాయణ మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో తూనికలు కొలతలు శాఖ ఇన్‌స్పెక్టర్ వి మోహన్ మాట్లాడుతూ రైతు బజారు బయట కూరగాయల ధరల పట్టికను ఏర్పాటు చేయాలన్నారు. తూనికల మిషన్లు ఎప్పటికప్పుడు రెన్యువల్ చేయించుకోవాలన్నారు. కుళ్లిపోయిన కూరగాయలు రైతు బజారులో ఉండకూడదని, ఎప్పటికప్పుడు వాటిని రైతు బజార్ బయట డస్ట్ బిన్ లో వేయాలన్నారు. కార్యక్రమంలో కే సుధాకర్, ఎం భాస్కర్ రావు, టి.సూర్యనారాయణ, వి.శ్యామల, కెవివి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఫిర్యాదుకూ రసీదు ఇవ్వాలి

- కాకినాడలో పోలీస్ స్టేషన్ల

- ఆకస్మిక తనిఖీల్లో డిఐజి పాలరాజు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని, ఫిర్యాదును స్వీకరించిన తర్వాత కేసులు పరిష్కరించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని పోలీసులు కేసుల దర్యాప్తులో ముందుకు సాగా లని డిఐజి జి.పాలరాజు తెలిపారు. గురువారం కాకినాడ ఎస్‌పి రవీంద్రనాథ్ బాబుతో కలిసి కాకినాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌తో పాటుగా పలు స్టేషన్లను సందర్శించి, రికార్డులను తనిఖీ చేసి, పలు సూచనలు చేశారు. అనంతరం డిఐజి మాట్లాడుతూ జిల్లాలో రాత్రి సమయంలో గస్తీ పెంచి నేరాలు జరగకుండా చూడాలని, చోరీ కేసులో పోయిన సొత్తును రికవరీ చేసి బాధితు లకు అందజేయాలన్నారు. మహిళలు, బలహీన వర్గాలపై జరిగే నేరాలను పరిమితమైన సమయంలో దర్యాప్తు పూర్తిచేసి నేరస్థులను అరెస్టు చేయడంతో పాటుగా చార్జి సీటు దాఖలు చేయాలన్నారు. హత్య కేసుల కన్నా, రోడ్డు ప్రమా దాలు ఎక్కువగా జరుగుతున్నాయని, పోలీసులు దీనిపై దృష్టి సారించి ప్రమాదాల నివారించేలా చర్యలు తీసుకో వాలన్నారు. ఆన్‌లైన్ యాప్ ఆకర్షణ గురై చాలామంది అమాయకుల అప్పుల్లో కురుకు పోతున్నారని, దీనిని కట్టిడి చేసేందుకు దృష్టి పెట్టాలన్నారు. సంక్రాంతికి యువత కోడిపందాలు, జూదా లకు వెళ్లకుండా సంప్రదాయమైన క్రీడల్లో పాల్గొనేలా చూడాలన్నారు కోడిపందేల నిర్వాహ కులపై కఠిన చర్యలు తప్పవన్నారు. మహిళా పోలీసులు సేవలను సద్వినియోగం చేసుకోవాలని, శాంతిభద్రతలు కాపాడటంలో ముందస్తు సమాచార సేకరణలో వారి సేవలు వినియోగించు కోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట అడిషనల్ ఎస్‌పి పి.శ్రీనివాస్, కాకినాడ డి.ఎస్.పి పి.మురళీకష్ణారెడ్డి, కాకినాడ సిఐ కే.శ్రీనివాస్, సర్పవరం ఇన్‌స్పెక్టర్ మురళీకృష్ణ, కాకినాడ వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ వి.కృష్ణ, ఎస్ఐలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



మహిళా పోలీసులతో మాట్లాడుతున్న డిఐజి పాలరాజు

సచివాలయాలతో సర్పంచ్ హోదా నిర్వీర్యం

ప్రజాశక్తి - కాకినాడ



మద్దతు తెలుపుతున్న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సర్పంచులు.

సచివాలయం వ్యవస్థ ఏర్పాటుతో రాజ్యాంగం కల్పించిన గ్రామ సర్పంచ్ హెూదాను నిర్వీర్యం చేస్తు న్నారని గుంటూరు జిల్లా సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు చిలకలపూడి పాపారావు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం స్థానిక రామరావుపేట లయన్స్ క్లబ్ భవనంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సర్పంచ్‌ల విస్తత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సర్పంచ్‌కు తెలియకుండా పంచాయతీలో కార్యకలాపాలు సాగించి సర్పంచ్ హక్కు, అధికారం లేకుండా స్థానిక స్వపరిపాలన ఉనికికి భంగం కలిగించే ప్రయత్నాలు చేస్తున్నారని పాపారావు ఆవేదన వ్యక్తం చేశారు. కిర్లంపూడి మండలం గోనేడ గ్రామపంచాయతీ సర్పంచ్ అల్లు విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలువురు సర్పంచులు సమస్య లను సమావేశం దష్టికి తీసుకువచ్చారు. జనవరి 5 గుంటూరు జిల్లా తాడేపల్లిలో రాష్ట్రస్థాయి సర్పంచ్‌ల సమాఖ్య సమావేశం ఏర్పాటు చేసి సర్పంచ్‌ల విధివిధానాలు హక్కులు అధికారాలు సాధన కోసం చర్చింస్తామ న్నారు. అనం తరం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి కలిసి వినతిపత్రం అంద జేస్తామన్నారు. జనవరి 5న జరిగే సమావేశానికి అధిక స్థాయిలో సర్పంచులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాజమహేంద్రవరం మండ పేట రూరల్ ఏడిద గ్రామ సర్పంచ్ భూరిగ ఆశీర్వాదం, గుంటూరు జిల్లా సర్పంచ్‌ల సమాఖ్య ఉపాధ్యక్షులు అరుదల సాంబశివరావు, జాస్తి వీరాంజనేయులు, పటాని వెంక ట్రావు, బడిరెడ్డి శివ, బగ్గా శేఖరబాబు, తదితులున్నారు.

ఎంఇఎ అధ్యక్షునిగా గిడుతూరి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - సామర్లకోట



కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న అసోసియేషన్ నాయకులు

మున్సిపాలిటీలో మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులుగా గిడుతూరి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మున్సిపా లిటీలో విధులు నిర్వహి స్తున్న సిబ్బంది సమస్యల పరిష్కారం నిమిత్తం ఎంప్లా యిస్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా గిడుతూరి శ్రీనివాసరావు, ఉపా ధ్యక్షులుగా ఎస్.శేషురాజు, ఈఎస్ఎస్ సిహెచ్‌వి ప్రసాద్ రావు, కార్యదర్శిగా పి.శ్రీనివాసరావు, సహాయ కార్యద ర్శులుగా ఎం.రమాదేవి, బి అప్పారావు, సిహెచ్ నూకరాజు, కోశాధి కారిగా ఎ.దుర్గారావు, కార్యవర్గ సభ్య లుగా డి.వెంకటలక్ష్మి, కె.వెంకటరమణ, ఎ. అపర్ణకుమారి, పి.సురేంద్ర కుమార్, కె.రాంబాబు, ఎ.శ్రీనివాస్, డిఎస్ఎన్ రాజు, జి శ్రీనివాస రావు, పి జానకి బాబు, బి వీరబాబు, ఆర్ వెంకటరమణ, కె.రామకృష్ణారావులు ఎన్నికయ్యారు. అనంతరం వారు కమిషనర్ నయీమ్ అహ్మద్‌ను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్య లపై వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో అన్ని శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి పాలనలో వ్యాపారాలు మానేశారు

ప్రజాశక్తి - కాకినాడ

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చిన్న, చితకా వ్యాపారాలు చేసుకునేవారు ప్రభుత్వ తీరుతో నష్టాలు రావడంతో వ్యాపారాలను మానేశా రని కాకినాడ మాజీ ఎంఎల్‌శ్రీ వనమాడి కొండబాబు విమర్శించారు. 'జె - టాక్స్ తో ఇదేమి ఖర్మ వ్యాపారస్తులకు' కరపత్రాన్ని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో ఏ వ్యాపారం చేయాలన్న ముందు జె టాక్స్ కట్టవలసిన పరిస్థితి దాపురించిం దన్నారు. దాని వల్ల వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయి ప్రజలు వ్యాపారస్తులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి బోణం సత్య నాగేశ్వరరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ విధానాలను కరపత్రం ద్వారా ప్రజల్లోకి తీసుకువెళతామని, ఈ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు వ్యాపారస్తులతో కలసి పోరాడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వాణిజ్య విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనం సత్య నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు కుక్కడపు బాలాజీ, నగర అధ్యక్షులు బచ్చు శేఖర్, ఎందన ఏసుబాబు, మల్ల గణేష్, అల్లు రాజు, షేక్ వల్లి, కుడుమిశెట్టి ప్రవీణ్, పాల్గొన్నారు.

గడ్డిమేటు దగ్ధం

ప్రజాశక్తి - కోటనందూరు

అల్లిపూడిలో పెద్ద చెరువు గట్టుపై గ్రామానికి చెందిన అంకమ్మ రెడ్డి జోగిరాజు మూడు రోజుల క్రితం ధాన్యం కుప్పనూర్చి ధాన్యాన్ని వేరు చేసి గడ్డిని మేటు వేసుకున్నారు. గురువారం ఉదయం ప్రమాదవశాత్తు గడ్డి మేటుకు నిప్పంటు కోవడంతో కాలిపోయే బూడిదయింది. ధాన్యం పక్కనే ఉన్నప్పటికీ స్థానికులు ధాన్యాన్ని కాలిపోకుండా కాపాడగలిగారు. తుని అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు.

రత్నగిరిపై 'ముక్కోటి' ఏర్పాట్లు

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం దేవస్థానం రత్నగిరిపై వచ్చే నెల ముక్కోటి ఏకాదశి సందర్భంగా విచ్చేసే యాత్రికులు స్వామి వారిని ఉత్తర ద్వారం దర్శనం చేసుకునేందుకు ఏర్పాట్లు చేసి నట్లు దేవస్థానం ఇఒ ఎన్.వి.ఎస్.ఎన్.మూర్తి తెలిపారు. గురువారం తన కార్యాలయంలో ఇందుకు సంబంధించిన వివరాలు ప్రజాశక్తి కి అందించారు. దేవస్థానం వైదిక కమిటీ సూచనలు మేరకు ఆ రోజున. వేకువ జామున ప్రధాన ఆలయంలో మూల వరులకు ప్రత్యేక పూజల అనంతరం ఉత్తర ద్వారం వద్ద సతీసమేతంగా స్వామి వారిని మధ్యాహ్నం 12 గంటల వరకు దర్శనాలు కల్పించనున్నట్లు ఇఒ తెలిపారు.

'జగనన్న ఇళ్ల స్థలాల కొనుగోళ్లలో భారీ అవినీతి'

ప్రజాశక్తి - ఏలేశ్వరం

పేదలకు పంపిణీ చేసేందుకు కొనుగోలు చేసిన జగనన్న ఇళ్ల స్థలాల కొను గోళ్లలో భారీ అవినీతి జరిగిందని ప్రతిపాడు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ వరుపుల రాజా ఆరోపించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మండలం లోని ఎర్రవరంలో జగనన్న ఇళ్ల స్థలాలను టిడిపి శ్రేణులతో కలిసి పరిశీలిం చారు. నివాసానికి అనువుగా లేని ప్రాంతాలలోనూ, ముంపు ప్రాంతాల లోనూ, ఊరికి దూరంగాను స్థలాలను సేకరించడం వలన లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోవడానికి ముందుకు రావడం లేదన్నారు. తక్కువ ధరకు స్థలాలు సేకరించి, ఎక్కువ ధరకు బిల్లులు పెట్టుకుని కోట్లాది రూపాయలు దిగమింగా రని ఆరోపించారు. జగనన్న ఇళ్ల స్థలాల సేకరణపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జ్యోతుల పెదబాబు, సూతి బూరయ్య, బసా ప్రసాద్, మైరాల కనకారావు, తోట వెంకటేశ్వరరావు, నక్క కష్ణ, ఉగ్గిరాల సతీష్ టిడిపి శ్రేణులు ఉన్నారు.

వ్యాయామంతో ఒత్తిడి దూరం

ప్రజాశక్తి-అమలాపురం

ప్రతి ఉద్యోగికి వ్యాయామం జీవితంలో ఒక భాగంగా అలవర్చుకున్నప్పుడే ఉద్యోగ విధి నిర్వహణలోని ఒత్తిడిలను అధిగమించవచ్చని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. గురువారం ఆయన కలెక్టరేట్‌లోని రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించి ఉద్యోగుల విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న ఒత్తిళ్లను గురించి ఆరా తీశారు. వాటిని అధిగమించేందుకు ఉద్యోగులు ప్రతి ఒక్కరు దైనందిన జీవితంలో చేపట్టా ల్సిన చిట్కాలను, వ్యాధుల రోగాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త లను వివరించి సిబ్బందికి అవగా హన పెంపొందించారు. ఉద్యోగుల మానసిక ఒత్తిళ్ళను తగ్గించేందుకు కలెక్టరేట్లో పలు కార్యక్రమాల నిర్వ హణకు చర్యలు చేపడతామనారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, పరిపాలనాధికారి కాశీ విశ్వేశ్వరరావు, భూసేకరణ సెక్షన్ సూపరింటెండెంట్ పి.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పశువులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -కాట్రేనికోన

మండల పరిధిలోని కాట్రేనికోన పంచాయతీ శివారు గచ్చకాయల పొరలో కాట్రేనికోన పశువైద్య సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో సంచార పశువులకు లంపిస్కిన్ వ్యాధి సోకడంతో గ్రామస్థుల సహకారంతో వాటికీ వైద్య పరీక్షలు నిర్వహించారు. అన్ని పశువుల్ని పరీక్షించి అనారోగ్యంతో ఉన్న ఏడు పశువులకు చికిత్స అందించారు. ఉప్పలగుప్తం సహాయ సంచాలకులు డాక్టర్ బి.నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు పశువుల్ని బయటకి సంచార పశువులుగా వదిలివేయకుండా ఆరోగ్య సంరక్షణ పై దృష్టి సారించాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో చెయ్యేరు పశు వైద్యులు డాక్టర్ ఎ.రమేష్ కుమార్, పశు వైద్య సహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సాగులో విత్తనశుద్ధి తప్పనిసరి

ప్రజాశక్తి-గోపాలపురం

సాగులో విత్తన శుద్ధిని తప్పనిసరిగా చేయాలని జిల్లా రైతు శిక్షణ కేంద్రం డిడిఎ బోసు బాబు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ మేలైన వ్యవసాయ పద్ధతులపై అవగాహన కార్యక్రమానికి జిల్లాలో వెంకటాయపాలెం గ్రామాన్ని పైలెట్ గ్రామం కింద ఎంపిక చేశారన్నారు. ఈ కార్యక్రమం ఎఒ రాజారావు ఆధ్వర్యంలో జరిగింది. దీనికి సంబంధించి ఈ గ్రామంలో 250 ఎకరాలకు సంబంధించిన రైతులతో 10 క్లస్టర్లగా ఏర్పాటు చేసి ప్రతి 25 ఎకరాలకు ఒక వ్యవసాయ సహాయకుడిని ఇన్చార్జిగా నియమించి ప్రతి బుధవారం పొలంబడి కార్యక్రమాన్ని ఈ గ్రామంలో నిర్వహిస్తున్నట్లుగా డిడిఎ తెలిపారు. వ కార్యక్రమంలో ఎఒ బి.రాజారావు, మండలంలోని గ్రామ వ్యవసాయ సహాయకులు అలాగే ప్రకతి వ్యవసాయం సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.



బాధితులకు ఆర్థిక సాయం చేస్తున్న ఎంఎల్ఎ జగ్గిరెడ్డి

అగ్నిప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి- రావులపాలెం

లక్ష్మీపోలవరంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో నిరాశ్రయులైన యణమదల పల్లంశెట్టి, మోటూరి శ్రీనుల కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి గురువారం పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందచేశారు. అనంతరం వారితో మాట్లాడుతూ ప్రభుత్వం నుండి రావలసిన అన్ని రకాల సహాయాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కర్రి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న, రమేష్, రాంబాబు

పలువురు వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-గోకవరం

తంటికొండ గ్రామంలో జెడ్‌పిటిసి సభ్యుడు దాసరి శ్రీరంగ రమేష్‌చ, తంటికొండ దేవస్థానం చైర్మన్ బదిరెడ్డి రాంబాబు(రెడ్డి) ఆధ్వర్యంలో సిఎం జగన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా టిడిపి కార్యకర్తలు పంతం సత్తిబాబు, పిల్లి త్రిమూర్తులు, కాకర యేసు, కేశం శెట్టి ఈశ్వరరావు, కవుల రాజు, దేవరశెట్టి దుర్గ, తదితరులు వైసిపిలో చేరారు, వీరికి దాసరి శ్రీరంగ రమేష్, బదిరెడ్డి రాంబాబులు వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా వైసిపిలో చేరిన పలువురు మాట్లాడుతూ సిఎం జగన్ పార్టీలకు, కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు చూసి ఆకర్షితులై పార్టీలో చేరామన్నారు.



యర్నగూడెంలో ప్రయాణికుల విశ్రాంతి భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ వెంకట్రావు

దాతల సహకారం అభినందనీయం

ప్రజాశక్తి -దేవరపల్లి

గ్రామాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని గోపాలపురం ఎంఎల్ఎ తలారి వెంకట్రావు అన్నారు. గురువారం యర్నగూడెం గ్రామంలో రూ.9లక్షల వ్యయంతో నిర్మించిన పోతుల శ్రీకాంత్ స్మారక ప్రయాణికుల విశ్రాంతి భవనాన్ని తలారి వెంకట్రావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సమాజ హితం కోసం సహకరించే దాతలు విద్యాసంస్థలు, ఆలయాల, ప్రభుత్వ కట్టడాలు వంటి వాటికి త్యాగనిరతితో భూదానాలు, విరాళాలు అందించి చిరస్మరణీయులుగా నిలుస్తారని అన్నారు. నాలుగు రోడ్ల కూడలి యర్నగూడెం సెంటర్ నిరంతరం ప్రయాణికులతో రద్దీగా ఉంటుంది. గ్రామానికి చెందిన దాత మాజీ సర్పంచ్ పోతుల బాబ రావు ప్రయాణికుల విశ్రాంతి భవన నిర్మాణానికి తన కుమారుడు శ్రీకాంత్ స్మారకంగా రూ.తొమ్మిది లక్షల విరాళాన్ని సర్పంచ్ బొంత భరత్ బాబుకి అందించారు. అన్ని వసతులతో కూడిన విశ్రాంతిభవనాన్ని నిర్మించారు. కార్యక్రమానికి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కె. దుర్గారావు, జెడ్‌పిటిసి సభ్యురాలు స్వర్ణలత, గ్రామ సర్పంచ్ భరత్‌బాబు, నరహరిశెట్టి రాజేంద్ర బాబు, పోతుల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ భవనం ప్రారంభం

ప్రజాశక్తి-కడియం

వేమగిరి పంచాయతీ పరిధిలో గల సచివాలయం-3 (జక్కంపూడి నగర్) రూ.40 లక్షలతో నిర్మించిన భవనాన్ని వైసిపి రాజమహేంద్రవరం రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా భవనాలకు స్థలాలను అందించిన దాత , గ్రామ మాజీ సర్పంచ్ వెలుగుబంటి వెంకటాచలం, చందన నాగేశ్వర్ లను స్థానికులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పలువురికి జ్ఞాపికల అందజేత

ప్రజాశక్తి-దేవరపల్లి

దేవరపల్లి బాలోత్సవ కమిటీ తరపున దేవరపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో 14న నిర్వహించిన కార్యక్రమాలకు సహకరించిన ఆంధ్రు అనిల్, బృందం, పెన్మత్స సుబ్బరాజు, గన్నమని కృష్ణకు జ్ఞాపికలు నిర్వాహకులు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో బలుసు సత్యనారాయణ, మహనీయుల ఆశయాలు కమిటీ అధ్యక్షులు ఉండవల్లి కష్ణారావు, దేవరపల్లి బాలోత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.